News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :173 | ఖమ్మం | శుక్రవారం, జూలై 31, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మోదీ మారాలి

- ప్రధాని పదవికి రాజీనామా చేస్తేనే మంచిది
- రాష్ట్రాల్లో విద్యార్థులను వేధిస్తే ఆందోళన
- కాక్రోచ్ చీఫ్ అభిజిత్ దీప్కే హెచ్చరిక

4

## సోషల్ మీడియాలో ప్రధాని మోదీ రాజీనామా లేఖ





- ఫేక్ లేఖగా గుర్తించిన కేంద్ర సంస్థ పీఐబీ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

4

## మందుగుండు సామాగ్రి వివరాలు భద్రపరచండి

- సుప్రీంలో పెల్లెట్ గన్స్ వినియోగంపై విచారణ

జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో ఢిల్లీ పోలీసులు పెల్లెట్ గన్స్ వినియోగంపై వివాదం నడుస్తోంది. దీనిపై గురువారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.



4

# తడిసి ముద్దయిన ఉత్తర తెలంగాణ

## రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లు.. అధికారులు అప్రమత్తం



- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు
- మేడిగడ్డ వద్ద వరద ఉధృతితో 85 గేట్లు ఎత్తివేత
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి
- కడెం జలాశయానికి భారీగా వరదనీరు చేరిక
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం
- ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత






వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడి ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనిస్తున్న తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో ఉత్తర తెలంగాణ అతలాకుతలమౌతోంది. నదులు, ఉపనదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. పరిస్థితుల తీవ్రత దృష్ట్యా ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేయగా.. మరో ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. భారీ వరదల నేపథ్యంలో నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు, కాళేశ్వరం వద్ద మేడిగడ్డ బ్యారేజ్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు సంబంధిత మంత్రులు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు హెచ్చరించారు.

- హైదరాబాద్, జూలై 30

వివరాలు 2వ పేజీలో







# విద్యారంగమే ప్రభుత్వ ప్రాధాన్యం

## 2034 వరకూ నేనే సీఎం: రేవంత్ రెడ్డి

- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యా బలోపేతానికే బడ్జెట్‌లో 9 శాతం కేటాయింపు
- టీచర్ల ప్రమోషన్లు, బదిలీలపై ఆందోళన అవసరం లేదు
- ప్రతి మండలాన్ని విద్యా క్లస్టర్‌గా అభివృద్ధి చేస్తాం
- చిన్న వయసులో హాస్టళ్ల కుటుంబ బంధాలపై ప్రభావం
- 2034 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ధీమా

తెలంగాణను విద్యాపరంగా దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నామని, పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. ఫిన్‌లాండ్, జర్మనీ పర్యటనను ముగించుకుని వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.

2

- హైదరాబాద్, జూలై 30



# 16 అడుగులకే గణేశ విగ్రహాలు

- రవాణా సమయంలో భద్రతా నిబంధనలు పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

2

# అంగన్‌వాడీలు మరింత బలోపేతం

- అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ
- జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సుల నిర్వహణ
- అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క

2





# యాపిల్ లోడ్ డీసీఎం బోల్తా

- డ్రైవర్‌ను వదిలేసి పండ్ల కోసం పరుగులు
- మహబూబాబాద్‌లో మానవత్వాన్ని మరిచిన జనం
- వైరల్‌గా మారిన ఘటన

వివరాలు 3లో..

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కన్నుమూత

అనారోగ్యంతో యశోద ఆస్పత్రిలో తుదిశ్వాస..

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర



**హైదరాబాద్:** భారాస సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కన్నుమూశారు. గురువారం అర్ధరాత్రి సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. గత ఆదివారం హనుమకొండలో ఛాతినొప్పితో అస్వస్థతకు గురైన సుదర్శన్‌రెడ్డికి వైద్యులు అత్యవసరంగా సీపీఆర్ నిర్వహించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వెంటిలేటర్‌పై సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నుంచి భారాస అభ్యర్థిగా విజయం సాధించి ఎమ్మెల్యేగా సేవలందించారు. ఆయన మృతితో భారాస శ్రేణులు, తెలంగాణ ఉద్యమ కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.



# ఓటరు జాబితా సవరణతో పథకాలకు సంబంధం లేదు

## ప్రజలు అనవసర అపోహలకు గురి కావద్దు

## ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్, జూలై 30:** రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటరు జాబితా సవరణకు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు మాత్రమేనని, ప్రభుత్వం పథకాలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించేందుకు మరో నాలుగు రోజులు గడువు మాత్రమే ఉన్నందున ఆగస్టు మూడవ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియ 100శాతం పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 76శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, గ్రామీణ ప్రాంతాల్లో 90శాతం పూర్తయిందని, ఇందులో ఖానాపూర్, బాల్కొండ, ఎల్లారెడ్డి, హుజూర్‌నగర్, నర్సంపేట్, వర్ధన్నపేట్, పరకాల, బోథ్ నియోజకవర్గాల్లో 100శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఇందుకు సంబంధించిన అధికారులను సిఈఓ ప్రశంసించారు. శేరిలింగంపల్లి, రంగారెడ్డి, మేడ్చల్, జిహెచ్ఎంసితో పాటు నిజామాబాద్, వరంగల్, ఖమ్మం లిం పట్టణ ప్రాంతాలలో డిజిటలైజేషన్ ప్రక్రియపై సంబంధిత డిఈఓలు ప్రత్యేక దృష్టి సారించి డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయడంలో ఓటరు పేర్లను తప్పులు లేకుండా అప్‌లోడ్ చేసేలా బిఎల్ఓలు, సూపర్ వైజర్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇఆర్ఓ, ఎఇఆర్ఓలు దీనిపై సమీక్షించి తప్పులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. డిజిటలైజేషన్ లో నిర్లక్ష్యం వహించిన బిఎల్ఓలు, సూపర్ వైజర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఈఓ హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ల రాష్నలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు. ఓటర్లలో మరణించిన వారు, ఇల్లుమరిన వారి వివరాలు, అందుబాటులో లేని వారి జాబితాను సిద్ధంచేసేటప్పుడు అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన బిఎల్ఏల సంతకాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఇఆర్ఓ, ఎఇఆర్ఓ, బిఎల్ఓ స్థాయిలలో జరిగే రాజకీయ పార్టీల సమావేశాలను వీడియోగ్రాఫ్ చేసి డాక్యుమెంట్ చేయాలన్నారు. దాంతోపాటు విఐపి, వివిఐపిల ఓటర్లను గుర్తించి మ్యాపింగ్ చేయాలన్నారు.

# 16 అడుగులకే గణేశ్ విగ్రహాలు..

## రవాణా సమయంలో భద్రతా నిబంధనలు పాటించాలి

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

**హైదరాబాద్, జూలై 30:** వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో గణేశ్ విగ్రహాల తయారీదారులకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. గణేశ్ విగ్రహాల గరిష్ట ఎత్తును 16 అడుగులకు పరిమితం చేయాలని స్పష్టం చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా, పర్యావరణహితంగా జరిగేలా తయారీ దశ నుంచే అన్ని భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో విగ్రహాల తయారీదారులతో మాట్లాడిన సీపీ.. గత ఏడాది హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సుమారు 23 వేల గణేశ్ విగ్రహాలు ప్రతిష్ఠించినట్లు తెలిపారు. విగ్రహాల రవాణా సమయంలో నాలుగు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తుచేస్తూ, ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మట్టి గణేశ్ విగ్రహాల తయారీకి ప్రాధాన్యం ఇవ్వాలని, చిన్న విగ్రహాల ప్రతిష్ఠాపనపై భక్తుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తయారీ కేంద్రాల్లో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, సురక్షిత విద్యుత్ వైరింగ్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ధూల్‌పేట్, జల్‌పల్లి, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల నుంచి విగ్రహాల రవాణాకు ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేయాలని, రద్దీ సమయాల్లో భారీ విగ్రహాల తరలింపును నివారించాలని ఆదేశించారు. రవాణాకు ముందు ట్రాఫిక్ పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, బుకింగ్, రవాణా సమయం, మార్గాల వివరాలను ముందుగానే పోలీసులకు అందజేయాలని సూచించారు. భారీ విగ్రహాల రవాణా సమయంలో విద్యుత్ తీగలు, ఫ్లైఓవర్లు, మెట్రో మార్గాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీపీ పేర్కొన్నారు. లోడింగ్, అన్‌లోడింగ్‌కు వినియోగించే క్రేన్లు, వాహనాలు ధృవీకరణ పొందినవే ఉపయోగించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

# నందిపంప్ హౌజ్ ద్వారా ఎత్తిపోతలు

**పెద్దపల్లి, జూలై 30:** కాళేశ్వరం ప్రాజెక్టు అనుబంధ లింక్-2 ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది పంప్ హౌస్ ద్వారా గోదావరి జలాల ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం నుంచి ఇక్కడి పంపు హౌస్ నుంచి నీటి ఎత్తిపోతల ప్రక్రియ మొదలుపెట్టిన విషయం తెలిసిందే. గురువారం కూడా నీటి ఎత్తిపోతలు కొనసాగాయి. 1,4,5,6 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేస్తున్నారు. ఒక్కో మోటార్ ద్వారా 3,150 క్యూసెక్కుల చొప్పున మొత్తం 4 మోటార్ల ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేసి నంది రిజర్వాయర్ లోకి ఎత్తిపోస్తున్నారు. అనంతరం అదే పరిమాణంలో నంది రిజర్వాయర్ క్రస్ట్ గేట్ల ద్వారా జలాలు ఏడో ప్యాకేజీ జంట సొరంగాల ద్వారా కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ లోకి వెళుతుంది. ఆ పంప్ హౌస్ లోని నాలుగు బాహుబలి మోటార్లను ఆన్ చేసి అక్కడ నుంచి వరద కాలువ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి నీటిని తరలిస్తున్నారు

# తడిసి ముద్దయిన ఉత్తర తెలంగాణ

- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు
- మేడిగడ్డ వద్ద వరద ఉధృతితో 85 గేట్లు ఎత్తివేత
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి
- కడెం జలాశయానికి భారీగా వరదనీరు చేరిక
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం
- ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత
- రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లు.. అధికారులు అప్రమత్తం





**హైదరాబాద్, జూలై 30:** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తుండగా, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కీలక జలాశయాలకు భారీగా వరదనీరు చేరుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రానున్న రెండు నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరిగింది. ప్రస్తుతం 12,900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరుకుంది. కాకతీయ కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు 77,442 క్యూసెక్కుల వరదనీరు చేరడంతో అధికారులు ఆరు గేట్లు ఎత్తి 67 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రవాహ ప్రాంతాలకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కు భారీగా వరద చేరడంతో మొత్తం 85 గేట్లను ఎత్తి 1,01,530 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదల శాఖ సూచించింది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం గురువారం ఉదయానికి 27 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఉట్నూరు, నార్నూరు, జైనూరు మండలాల్లో నర్సాపూర్, శాంతాపూర్ వాగులు ఉప్పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చెరువులు మత్తడి పారుతుండగా ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొగత జలపాతం ఉధృతంగా ప్రవహించడంతో అటవీశాఖ అధికారులు పర్యాటకుల సందర్శనను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రమాదకర పరిస్థితుల దృష్ట్యా జలపాతం పరిసర ప్రాంతాలకు వెళ్లొద్దని హెచ్చరించారు.

### రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లు

తీవ్ర వర్షాల నేపథ్యంలో ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు తదితర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

### ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం

భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహించి, రోడ్లు, వంతెనలు, కల్వర్టుల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, గోదావరి పరివాహక ప్రాంతాలు, జలపాతాలు, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట ఎస్డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

### సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సూచనలు

భారీ వర్షాల నేపథ్యంలో నగరంలోని సంస్థలు సాధ్యమైనంత వరకు వర్క్ ఫ్రమ్ హోమ్ అమలు చేయాలని, ఉద్యోగులకు విడతల వారీగా ముందస్తు లాగౌట్ ఇవ్వాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని, వర్షాల సమయంలో జాగ్రత్తగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యారంగమే ప్రభుత్వ ప్రాధాన్యం

## 2034 వరకూ నేనే సీఎం: రేవంత్ రెడ్డి

- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- విద్యా బలోపేతానికే బడ్జెట్‌లో 9 శాతం కేటాయింపు
- టీచర్ల ప్రమోషన్లు, బదిలీలపై ఆందోళన అవసరం లేదు
- ప్రతి మండలాన్ని విద్యా క్లస్టర్‌గా అభివృద్ధి చేస్తాం
- చిన్న వయసులో హాస్టళ్ల కుటుంబ బంధాలపై ప్రభావం
- 2034 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ధీమా




**హైదరాబాద్, జూలై 30:** తెలంగాణను విద్యారంగంలో దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికే అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ 9 శాతం నిధులు కేటాయిస్తున్నామని సీఎం వెల్లడించారు. ఓట్ల రాజకీయాల కోసం కాకుండా పిల్లల భవిష్యత్తు కోసం విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నానని చెప్పారు. గత ప్రభుత్వాలు ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తే, తమ ప్రభుత్వం విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టి పెట్టిందన్నారు. ప్రస్తుతం లక్షలాది మంది ఇంజినీరింగ్ పట్టభద్రులు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి పరిస్థితి రాకుండా విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. చిన్న వయసులోనే పిల్లలను హాస్టళ్లలో ఉంచడం వల్ల కుటుంబ బంధాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి మండలాన్ని ఒక విద్యా క్లస్టర్‌గా అభివృద్ధి చేసి స్థానికంగానే నాణ్యమైన విద్య అందించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు తీసుకురావడానికి ప్రతి ఏడాది ఎంపిక చేసిన 10 నుంచి 12 మంది ఉపాధ్యాయులను విదేశాలకు 'స్టడీ లీవ్'పై పంపనున్నట్లు సీఎం ప్రకటించారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలపై ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దని, ఆ బాధ్యతను తానే స్వయంగా పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. 2024 జనవరి నుంచి ప్రతి నెల ఒకటో తేదీకే జీతాలు చెల్లిస్తున్నామని, హాస్టళ్లలో డైట్, ఇతర అలవెన్సులను కూడా పెంచినట్లు గుర్తుచేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన సీఎం, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా అత్యున్నత స్థానాలకు చేరుకోవచ్చని చెప్పారు. "ప్రభుత్వ పాఠశాలలో చదివితే తెలంగాణ ముఖ్యమంత్రి అవుతాను" అనే ఆత్మవిశ్వాసం ప్రతి విద్యార్థిలో ఉండాలని పిలుపునిచ్చారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఎలాంటి మంత్రి పదవి అనుభవం లేకుండానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. రాజకీయ అంశాలపై స్పందిస్తూ 2034 వరకు తానే తెలంగాణ ముఖ్యమంత్రిగా కొనసాగుతానని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దీనిపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. ప్రతిపక్షాలు తన రాజీనామా కోరుతున్నాయని ప్రస్తావిస్తూ, విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ అందించినందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. విద్యావ్యవస్థ బలోపేతం కావడంలో తమ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర విద్యారంగ ర్యాంకింగ్ కూడా మెరుగుపడిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనపై కూడా సీఎం విమర్శలు గుప్పించారు. 2014 తర్వాత కేంద్ర ప్రభుత్వ అప్పులు గణనీయంగా పెరిగాయని ఆరోపించారు. విమర్శలను పట్టించుకుంటూ ఉంటే అభివృద్ధి సాధ్యం కాదని, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

- టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ
- జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సుల నిర్వహణ
- అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, జూలై 30:** అంగన్‌వాడీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సమస్యలను తక్షణమే గుర్తించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్లు, ఆయాలకు అందించే నూతన యూనిఫామ్‌లను పరిశీలించి, అక్టోబర్ మొదటి వారంలోగా వాటిని సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం 17 ఉన్న శిశు దత్తత కేంద్రాలను విస్తరించి ప్రతి జిల్లాలోనూ ఒక అడాప్షన్ సెంటర్ ఉండేలా చూడాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు ఇచ్చామని అధికారులు తెలిపారు. మిగతా జిల్లాల్లో కలెక్టర్లతో మాట్లాడి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు అందుతున్న పోషకాహారం, వారి ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి నివేదిక అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ నిధులు ల్యాప్స్ కాకుండా పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులకు నిర్దేశిరచారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లాల వారీగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో సదస్సులు నిర్వహించి వారి సూచనలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, ఆయాల యూనిఫార్మ్‌లను అక్టోబర్ మొదటి వారంలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 అడాప్షన్ సెంటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు జారీ కాగా మిగిలిన జిల్లాల్లో కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పోషకాహారం, ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి, దాని ఆధారంగా పోషకాహార కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు లాప్స్ కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి రూపాయిని సమర్థవంతంగా వినియోగించాలని మంత్రి అధికారులకు సూచించారు.

## గంగమ్మ తల్లి పూజ చేసిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ కొల్చారం నర్సాపూర్ :**మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ రోజుల క్రితం నుంచి భారీగా వర్షాలు కురవడంతో చిన్న ఘనాపూర్ ఆయగడ్డకు పైనుండి నీటి లీలు వెళ్లడం పొంగిపొర్లుతున్నదంటని ఎమ్మెల్యేసునీత లక్ష్మారెడ్డి చిన్న గణపూరు ఘనంగా గంగమ్మ తల్లికి పూజలు చేసి రైతులకు ఎలాంటి ఇరవై లేకుండా రాంపూర్ కిష్టాపూర్ రైతులకు నేటి సమస్యలు లేకుండా పోయిన వెంటనే ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఆరే రవీందర్ కోనాపూర్ తుంకలపల్లి సంతోష్ వివిధ గ్రామ వివిధ గ్రామ సర్పంచులు ఉపసర్పంచులు మాజీ సర్పంచులు జెడ్పిటిసిలు ఎంపిటిసిలు పాల్గొన్నారు

## పొంగిపొర్లుతున్న కుంటాల.పోచర జలపాతాలు



**సికె న్యూస్ ప్రతినిధిలి అదిలాబాద్ జిల్లా కుంటాల పోచర** ఉగ్రరూపం దాల్చిన జలపాతాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా రెండు మూడు రోజుల నుండి ఎడతెర పని కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో. ప్రముఖ పర్యటక ప్రాంతాల్లో పోచ్చార కుంటాల గాయత్రి. గన్ పూర్ కనకాయి జలపాతాలు ఉగ్ర రూపం దాల్చింది ఎగువ ప్రాంతాల నుంచి భారీ వర్షపు నీరు చేరడంతో జలపాతం ఓరెత్తు. భయంకర వాతావరణ తలపిస్తూ కల్పిస్తుంది నిన్నటికి పోలిస్తే ఈరోజు వరద ఉధృతి ప్రమాదార స్థాయికి పెరగడంతో అటవీశాఖ యంత్రంగా తక్షణ చర్యలు చేపట్టింది పర్యటకులకు భద్రత దృష్టిలో ఉంచుకొని జలపాతా వద్దకు ఎవరిని అనుమతించడం లేదు జాగ్రత్తగా పర్యాటక కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు వరద పెరగడంతో పర్యటకులు ఎవరిని జలపాతం వద్దకు అనుమతించడం లేదు అధికారులు

## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

- పలుచోట్ల నిలిచిపోయిన రవాణా వ్యవస్థ
- నిండిపోయిన చెరువులు కుంటలు



**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి....**ఎడతెరిపలేని కుదుస్తున్నావా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగాఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి పలు గ్రామాల్లో రాకపోకల నుంచి జనజీవ ప్రవహిస్తున్నాయి పొడుస్తున్న భారీ వర్షానికి ఎగువ ప్రాంతాల నుండి భారీగా నీరు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు ప్రత్యేకంగా పిల్లలు పెద్దలు వాగులు చెరువులు కాలువలు వరద ప్రమాద ప్రాంతాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలని అక్కడ సెల్ఫీలు తీసుకోకుండా జాగ్రత్త ఉండాలని అధికారులు ప్రజలు సూచిస్తున్నారుద

## తుఫాన్ వర్షం కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సర్పంచ్ వనజ స్వామి,**



**జులై 30 (సీ కే న్యూస్) చేగుంట (దౌల్తాబాద్)**తుఫాన్ కారణంగా వర్షాలు పడుతున్న సంభవించే ప్రమాదాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గొడుగుపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి సూచించారు.
గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో వర్షాకాల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కరెంట్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ వైర్లు, ఇంట్లోని స్విచ్‌బోర్డులు, ప్లగ్ పాయింట్లను తడి చేతులతో తాకరాదని హెచ్చరించారు.
వ్యవసాయ పనుల సమయంలో విద్యుత్ మోటార్లు, స్టార్టర్ బాక్స్‌ల వద్ద పాములు, విషపురుగులు ఉండే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న లేదా పగుళ్లు ఏర్పడిన ఇళ్లలో నివసించకుండా, అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.
అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే గ్రామపంచాయతీ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, ప్రతి కుటుంబం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరారు. వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను నివారించి ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చని సర్పంచ్ మద్దెల వనజ స్వామి కోరారు.

# ఆపద అంటే అర నిమిషంలో ముందుటా

**ఆదిలాబాద్ జిల్లా సికే న్యూస్ ప్రతినిధి.....**
భారీ వర్షానికి కూలిన ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్
ధైర్యంగా ఉండండి ఇండ్లు మంజూరు చేస్తాం
తక్షణమే వ్యక్తిగత ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్
ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నెరడిగొండ మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ మరియు ఈశ్వరి బాయి ఇండ్లు కూలిపోవడంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కోల్పోయిన వారి జాబితాను సిద్ధం చేయాలని నష్టపరిహారం కొరకు నివేదిక అందజేయాలని అధికారులు ఎమ్మార్వో, ఎంపిడివోలను ఆదేశించారు. మండలంలో ఎక్కడ ఎవరికి నష్టం కలిగిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ పండరీ, నాయకులు సాబ్లే సంతోష్, రాథోడ్ సురేందర్, సుజీల్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే 12 గంటలు జిల్లాకు రెడ్ అలర్ట్



### ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దు:జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాదు: జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి** జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపద్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం తాంసి మండలం భీమన్న వాగు కల్వర్టు ప్రాంతాన్ని, మత్తడి వాగు ప్రాజెక్ట్ ను ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన పర్యటించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల వేళ ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో గత 24 గంటల్లో సగటున 60 మి.మీ వర్షపాతం నమోదైందని, ముఖ్యంగా ఇచ్చోడ, బజార్‌హత్నూర్ పరిధిలో 10 నుంచి 11 సెంటీమీటర్ల మేర భారీ వర్షం కురిసిందని తెలిపారు. మత్తడి వాగు ప్రాజెక్టు వద్ద నీటిమట్టం వేగంగా పెరుగుతుండటంతో గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో దిగువ ప్రాంత ప్రజలను ముందస్తుగానే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. వాగులు, చెక్ డ్యామ్‌ల వద్ద పొంగిపొర్లుతున్న లోలైన్ కాజ్‌వేల వద్ద ప్రమాదాలు జరగకుండా గ్రామ పంచాయతీ అధికారులు, పోలీసుల భాగస్వామ్యంతో బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నిలిపివేసినట్లు చెప్పారు. వర్షాల వేళ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, ప్రాజెక్టుల వద్దకు చేపల వేటకు వెళ్లడం గానీ, యువత ప్రమాదకర రీతిలో 'రీల్స్' చేయడం గానీ చేయకూడదని, అలాంటి చర్యలపై కఠిన ఆంక్షలు అమలులో ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ విషయమై గ్రామ పంచాయతీల్లో చాటింపు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.
పాతపడిపోయిన, మట్టిగోడలు కలిగిన ప్రమాదకర ఇళ్లలో నివసిస్తున్న వారిని గుర్తించి, వారిని బంధువుల ఇళ్లకు లేదా పంచాయతీల్లో ఏర్పాటు చేసే తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 12 గంటల పాటు జిల్లా రెడ్ జోన్ పరిధిలోనే ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1939 లేదా 100 నంబర్‌కు సంప్రదించాలని, జిల్లా యంత్రాంగం నిరంతరం సహాయక చర్యలకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.
ఈ పర్యటనలో తాంసి, తలమడుగు తహసీల్దార్లు గణేష్, రాజ్ మోహన్, నీటి పారుదల శాఖ అధికారులు ఈఈ నరేష్, డిఈఈ శ్రీనివాస్ రావు, ఏఈఈ హరీష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# చంద్రుగొండలో రూ.1.25 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

- ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి.
- 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం -- పూరి గుడిసెలు లేని తెలంగాణే లక్ష్యం.

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 30,** ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ ఫలాలు చేరవేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార–పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో గురువారం రూ.1.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.
మంత్రి ముందుగా మంగయ్య బంజార గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు, కల్వర్టు, సీసీ రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామానికి 24 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు ప్రకటించారు.
తదుపరి పొకలగూడెంలో రూ.60 లక్షలతో నాలుగు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇప్పటికే గ్రామానికి 77 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, మిగిలిన అంతర్గత రహదారులను కూడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.
అనంతరం రావికంపాడులో రూ.20 లక్షలతో రెండు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం భారీ అప్పులు మిగిల్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా, మరో 16 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చెప్పారు.
మహిళల ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు రూ.70 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు సంక్షేమ పథకాలు సమర్థంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.
ఇందిరమ్మ గృహాల పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షలు కలిపి మొత్తం 7 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. హైదరాబాద్‌కు ప్రత్యేకంగా లక్ష ఇళ్లను మంజూరు చేశామని, రాష్ట్రంలో పూరి గుడిసెలు లేకుండా ప్రతి అర్హ కుటుంబానికి శాశ్వత నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.
గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు, తాగునీటి సౌకర్యాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, చంద్రుగొండ మండలంలో చేపట్టిన పనులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని మంత్రి అన్నారు.
ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, మంగయ్య బంజార గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రి చొరవతో మండలానికి మరిన్ని అభివృద్ధి పనులు మంజూరవుతున్నాయని తెలిపారు.
జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సర్వే పూర్తయిందని, అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతోందన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రై డే' కార్యక్రమం నిర్వహిస్తూ పారిశుధ్య చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో మధు, తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, పంచాయతీ అధికారి అనూష, గృహనిర్మాణ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## హైదరాబాద్ లో జరిగే బోనాల జాతరకు హాజరు కావాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను ఆహ్వానించిన ఆర్టీసీ డిఎం



**సి కె న్యూస్ ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్స్ లో నిర్వహిస్తున్న శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవానికి హాజరుకావాలని ఈరోజు ఆదిలాబాద్ ఆర్టీసీ డిఎం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను ఆహ్వానించారు

## డిజిటల్ ప్యానల్ లను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే
- కష్టం అని విజిల్ కొడితే అన్నలా వాలిపోతా



**అదిలాబాద్ జిల్లా సికె న్యూస్ ప్రతినిధి......**నెరడిగొండ మండలంలోని పెద్ద బుగ్గరం గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ ప్యానల్లు మరియు క్లాస్ రూమ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని, గురుకుల పాఠశాలల్లో సీట్ల కొరకు విద్యార్థులు పోటీలు పడుతున్నారని, ప్రతీ రోజు జాతరగా మా ఇంటి వద్దకు విద్యార్థులు సీట్ల కోసం వస్తున్నారని అక్కడే మనకు గురుకుల పాఠశాలల ప్రత్యేక తెలుస్తుందన్నారు. కచ్చితంగా విద్యార్థినిలు మెరుగైన చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని అన్నారు. పాఠశాలకు రావడానికి ప్రత్యేకంగా సీసీ రోడ్డు నిర్మిస్తామన్నారు. విద్యార్థుల కోరిక మేరకు డైనింగ్ హాల్ తో పాటు ప్రత్యేకంగా పాఠశాలలోనే వాటర్ ప్లాంట్ సైతం తప్పకుండా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అభియాన్ (ఎదీ+-=ూా+) కింద రైతు జలనిధి (ఫార్మ్ పాండ్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

వ్యవసాయ నీటి కుంట స్థలాన్ని పరిశీలించిన అధికారులు -- గ్రామ సర్పంచ్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని, జూలై 30: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్‌గార్ అభియాన్ (ఎదీ+-=ూా+) కార్యక్రమంలో భాగంగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో అమలు చేస్తున్న రైతు జలనిధి (ఫార్మ్ పాండ్) పథకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు చింతకాని మండలంలోని తిరుమలాపురం గ్రామంలో గురువారం రోజు బల్లి రామకృష్ణ వ్యవసాయ క్షేత్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) కార్తీక్, గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, గ్రామపంచాయతీ టీఏ వై. కృష్ణయ్య కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు తమ వ్యవసాయ భూముల్లో లిరైతు జలనిధి (ఫార్మ్ పాండ్)లిలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సేకరించిన నీటిని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించడం ద్వారా సాగునీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. అంతేకాకుండా భూగర్భ జలాల మట్టం పెరగడం, పంటల దిగుబడి మెరుగుపడడం, ఎండాకాలంలో కూడా సాగుకు నీటి లభ్యత ఉండడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.

ఫార్మ్ పాండ్‌ల ద్వారా చేపల పెంపకం, పశువుల తాగునీటి అవసరాలు తీర్చుకోవడం, సూక్ష్మ సేద్యం చేపట్టడం వంటి అదనపు ప్రయోజనాలు కూడా పొందవచ్చని పేర్కొన్నారు. రైతుల భూవిస్తీర్ణాన్ని బట్టి వివిధ పరిమాణాల్లో ఫార్మ్ పాండ్‌ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.

ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ధరణి పత్రాలు, బ్యాంకు ఖాతా వివరాలతో గ్రామపంచాయతీ కార్యాలయం, వ్యవసాయ శాఖ అధికారులు, ఏపీఓ లేదా ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని నీటి సంరక్షణ చర్యలు చేపట్టి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో గోగుల నరసింహారావు, బల్లి వీరభద్రం, మడిపల్లి రామకృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాతర్లపాడు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అల్పాహార పథకం ప్రారంభం...





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న అల్పాహార పథకం కింద పాతర్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య గారు మరియు ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ తో కలిసి ప్రారంభించారు.

విద్యార్థులతో కలిసి మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం,విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగాలని నిర్వహణ బాధ్యులకు తెలియజేయటం జరిగింది. ఉదయంపూట పోషకాహారం అందించడంవల్ల విద్యార్థులు ఉత్సాహంగా తరగతులకు హాజరై ఏకాగ్రతతో చదువుకుని మెరుగైనఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి సంక్షేమకార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. ఉప సర్పంచ్ దారెల్లి సురేష్, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్ సర్పంచ్ డి. ఆర్ విజయ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** గద్వాల పట్టణంలో తన గృహం నందు ధరూర్ సర్పంచ్ డి. ఆర్ విజయ్ నిన్న సాయంత్రం కాలం కాళ్లు జారి కింద పడడంతో చెయ్యికి ఫ్రాక్చర్ అయినది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఈరోజు లిఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సర్పంచ్ డి. ఆర్ విజయ కుమార్ ఇంటికి వెళ్లి ఆయన ను పరామర్శించి ఆరోగ్యం యోగక్షేమాలను అడిగి తెలుసుకొని, వైద్యులతో మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించారు....

ఎమ్మెల్యే వెంట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు అజయ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు సన్నద్ధం అవుతోన్న తెలంగాణ

### రాష్ట్ర క్రీడా సంఘాలతో వ్యూహాత్మక సమావేశాలు ప్రారంభించిన స్పోర్ట్స్ అథారిటీ



**సి కె న్యూస్ హైదరాబాద్:** ఖేలో ఇండియా యూత్ గేమ్స్ (కేఐవైజీ) నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో, రాష్ట్ర క్రీడాకారులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర క్రీడా సంఘాలతో వ్యూహాత్మక సమావేశాల శ్రేణిని ప్రారంభించింది. స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్‌పర్సన్ ఢ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్ అధ్యక్షతన జరిగిన తొలి సమావేశంలో అథ్లెటిక్స్, సైక్లింగ్, ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, బ్యాడ్మింటన్, మల్లఖంబ్, గట్కా, కలరిపయట్టు తదితర రాష్ట్ర క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ నుంచి పతకాల సాధనకు అవకాశమున్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి శాస్త్రీయ విధానంలో శిక్షణ అందించే కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఎంపిక ప్రక్రియను మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. ముందుగా సెలెక్షన్ ట్రయల్స్, అనంతరం ఫస్ట్ లెవల్ క్యాంప్, చివరగా కోర్ క్యాంప్ నిర్వహించేలా ప్రణాళికను రూపొందించారు. ప్రతి దశకు సంబంధించిన కాలవ్యవధి, శిక్షణా ప్రణాళిక, అవసరమైన మౌలిక వసతులు, క్రీడా సామగ్రి, కోచ్‌ల నియామకం తదితర అంశాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా డా. ఎ. సోనిబాలా దేవి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో స్వరాష్ట్రంలోనే తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి, వారికి వ్యవస్థీకృత శిక్షణ అందించేందుకు ఎస్ఏటీజీ కట్టుబడి ఉందన్నారు.

రాష్ట్రానికి పతకాల అవకాశాలు అధికంగా ఉన్న క్రీడలను గుర్తించి, వాటికి అనుగుణంగా ప్రత్యేక శిక్షణా శిబిరాలు, కోచింగ్, అవసరమైన సహాయ సహకారాన్ని అందించే దిశగా క్రీడల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా మిగిలిన రాష్ట్ర క్రీడా సంఘాలతోనూ దశలవారీగా సమావేశాలు నిర్వహించి సన్నాహాలను మరింత వేగవంతం చేయనున్నట్లు వెల్లడించారు.

ఈ సమావేశంలో ఎ డిప్యూటీ డైరెక్టర్లు రవీందర్, శ్రీనివాస్, అశోక్, పి ఆర్ ఓ సురేష్ కాలేరు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, ప్రతినిధి ప్రవీణ్‌తో పాటు వివిధ రాష్ట్ర క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ జీవో నం,641ను తక్షణమే రద్దు చేయాలి.




- **డిల్లీ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందె బాబయ్య,**
- **ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఏర్పాటు చేయడం అన్యాయం.**

**షాద్ నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి,జులై 30:** కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డ్ ఏర్పాటును తక్షణమే నిలిపివేసి దాని కోసం జారీ చేసిన జీవో నం.641ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి షాద్‌నగర్ ఇంచార్జి అందే బాబన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకులు జి.కిషన్ రెడ్డిని గురువారం న్యూఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఆందోళనలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ముందుకు సాగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో సుమారు 40 గ్రామాల ప్రజల జీవనోపాధి వ్యవసాయం పర్యావరణం భూగర్భ జలాలు ప్రజారోగ్యం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని వివరించారు ఇప్పటికే పరిశ్రమల కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలపై మరో భారీ డంపింగ్ యార్డ్ మోపడం అన్యాయమని తెలిపారు చిన్న రైతుల భూములు విలువ కోల్పోవడం పంటల దిగుబడులు తగ్గిపోవడం తాగునీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం గాలి కాలుష్యం పెరగడం వల్ల భవిష్యత్ తరాల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశాలను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా ఉపసంహరించుకునేలా కేంద్ర స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ సమస్యను కేవలం ఒక గ్రామ సమస్యగా కాకుండా మొత్తం షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశంగా పరిగణించాలని కోరారు బీజేపీ మొదటి నుంచే సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిలిచిందని రైతులు మరియు ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, షాద్‌నగర్ ఇంచార్జి అందే బాబన్న స్పష్టం చేశారు.

## నెల రోజులు గడిచినా కుల ధ్రువీకరణ పత్రం జారీ కాలేదు.. బాధితురాలి ఆవేదన



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని :** రెవెన్యూ శాఖలో అమలవుతున్న కొత్త విధానంలో సర్టిఫికెట్ల జారీకి పలు దశల్లో ఆమోదాలు అవసరమని, అందువల్ల కనీసం 20 రోజుల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని జీపీఓలు పోస్టర్లు, సందేశాల ద్వారా ప్రజలకు సూచిస్తున్నారు. మీసేవలో దరఖాస్తు, జీపీఓ లాగిన్, గిర్దావర్ లాగిన్, డిప్యూటీ తహసీల్దార్ లేదా తహసీల్దార్ ఆమోదం అనంతరం మీసేవ ద్వారా సర్టిఫికెట్ జారీ అవుతుందని కూడా అవగాహన కల్పిస్తున్నారు.

అయితే, ఈ సూచనలకు విరుద్ధంగా నెల రోజులు గడిచినా సర్టిఫికెట్లు అందడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన బెల్లంకొండ పార్వతి 30-06-2026న మీసేవ కేంద్రంలో కుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటి వరకు సర్టిఫికెట్ జారీ కాలేదని తెలిపారు.

సమయానికి సర్టిఫికెట్లు జారీ చేయలేని పరిస్థితిలో ప్రజలను 20 రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ పోస్టర్లు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండాలని సూచిస్తున్నప్పటికీ, నెలలు గడిచినా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలోని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెండింగ్‌లో ఉన్న కుల ధ్రువీకరణ దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులైన వారికి సర్టిఫికెట్లు జారీ చేయాలని బాధితులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## రేషన్ కార్డుదారులకు, ఈ కేవైసీకి, నేటితో ముగేయనున్న గడువు

- **నకిలీ కార్డుల ఏరివేతే లక్ష్యం,**
- **కేవైసీ చేయించుకుంటే రేషన్ బియ్యం బంద్.**
- **కేవైసీ పొడిగింపు కోరుకున్న ప్రజలు**





**జులై 30 (సీ కే న్యూస్) చేగుంట:** అర్హులైన పేదలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలని ఉద్దేశంతో బోగస్ రేషన్ కార్డుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం, ఈ కేవైసీ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది, రేషన్ కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానించడం ద్వారా మరణించిన వారి పేర్లను తొలగించి అనర్హులను ఏరీ వేయడానికి ఈ ప్రక్రియ ఎంతో దోహదపడుతుంది, దీనికి అనుకూలంగా జులై 31,07,2026 నాటికి గడువు ముగేయనుంది,

కేవైసి ప్రక్రియ చివరి తేదీ, ఈ నెల 31 తో, ముగేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు, ఇప్పుడిప్పుడే వర్షాలు ప్రారంభం కావడంతో ప్రజలు వ్యవసాయ పనుల్లో నిగ్నమయారు, ఈ పక్రియను మరో 15 రోజులు పొడిగించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, రైతగం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, ఎందుకంటే సర్వర్ పనిచేయకపోవడంతో అటు అధికారులు కూడా ఏమి చేయలేక పోతున్నారు, ప్రజలు మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా మరో 15 రోజులు గడువును పొడిగించి ప్రజలకు సంక్షేమ పథకాలు నిధులు చేరాలంటే గడువును పొడిగించినప్పుడే పేద నీరు పేదలకు, సంక్షేమ పథకాలు అందుతాయని, వారు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వాన్ని గడువును పొడిగించాలని వారు కోరారు,

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### ఫరూఖ్‌నగర్ యాదవ కాలనీ బోనాల ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 30**

షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్ యాదవ కాలనీలో నిర్వహించిన బోనాల ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపులో భక్తులతో కలిసి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల ఉత్సవాలను భక్తి, ఐక్యతతో నిర్వహించడం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, యుగంధర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, చీపిరి రవి యాదవ్, బిక్షపతి, చెర్క శివ, అశోక్, బాబా ఘోరీ, మహమూద్, నవీన్, సాయి, అభిలాష్, శ్రీనివాస్ తదితరులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణి మోటార్స్‌లో నూతన బ్రిజా వాహన మోడల్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- తక్కువ ధరలో అధిక ప్రయోజనాలు, భద్రత కలిగిన వాహనాలు సామాన్యులకు అందుబాటులో ఉండాలి
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సిఐ నర్సయ్య తదితరులు..



షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి జూలై 30:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో ఉన్న కళ్యాణి మోటార్స్ నందు గురువారం నిర్వహించిన నూతన బ్రెజ్జా వాహన మోడల్ ఆవిష్కరణ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి నూతన బ్రెజ్జా వాహనాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో లభించే, అధిక ప్రయోజనాలు కలిగిన, భద్రతా ప్రమాణాలు ఉన్న వాహనాలు నేటి అవసరమని అన్నారు. ఆటోమొబైల్ రంగం నాణ్యమైన సేవలు, సరికొత్త సాంకేతికతతో వినియోగదారుల విశ్వాసాన్ని మరింత పెంచాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సీఐ నర్సయ్య,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్పంచ్ బోకుల శ్రీరాములు,రాయికల్ శ్రీనివాస్,లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ అశోక్,తుపాకుల శేఖర్,మల్లేష్,నరసింహ, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల పట్టణంలోని స్మశాన వాటికను మున్సిపల్ చైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి భర్త,కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల నర్సింహులు యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు.

స్మశాన వాటికలో బోరు ద్వారా నీటి సరఫరాలో ఇబ్బందులు ఉండటం, అలాగే ముళ్ల కంపలు, పొదలు అధికంగా పెరిగి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీర్‌ను పిలిపించి, బోరు మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, స్మశాన వాటికలో పెరిగిన ముళ్ల కంపలు, పొదలను వెంటనే తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశించారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్మశాన వాటికలో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్. తెలుగు వెంకటమ్మ. కబీర్ దాస్ అనిత నర్సింహులు తెలుగు. లత వంట భాస్కర్ ఇంజనీర్స్ సతీష్.వార్డ్ ఆఫీసర్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## 48వ చాతుర్మాస్య మహోత్సవానికి బాసు హనుమంతు నాయుడు కి ఆహ్వానం....

- ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన కమిటీ సభ్యులు....



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు గారి స్వగృహం నందు ధరూర్ మండలం పెద్ద చింతరేవుల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి కళ్యాణ మండపం నందు వచ్చేనెల 08-08-2026 తేదీ నుంచి 25-09-2026 వ తేదీ వరకు జరిగే 48వ చాతుర్మాస్య మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ని కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి,ఆహ్వాన పత్రికను అందజేసి,ఆహ్వానించారు.....

ఈ కార్యక్రమంలో అల్లపాడు ప్రతాప్, వెంకటేష్ నాయుడు,చక్రిధర్ రెడ్డి, బీచుపల్లి,జాంపల్లి భరత్ సింహారెడ్డి,శ్రీరాములు,డ్యామ్ శ్రీను,గోనుపాడు మాలిక్,నరసింహులు,రాము,వీరేష్,ప్రహ్లాద్,రాముడు,ఆంజనేయులు,మరియు కమిటి సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## 2లక్ష 50వేలు రూపాయల ఎూజ లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ 28వ వార్డ్ షేరెల్లి వీధి చెందిన సత్యమ్మ ఎ/శీ లక్ష్మన్న మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50వేలు రూపాయల ఎూజ లెటర్ ను లిలిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

**జీరో క్యాజువాలిటీస్ లక్ష్యంగా సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 30,రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు.

గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్రంలోని వర్ష పరిస్థితులు, వరద నివారణ చర్యలు, ముందస్తు సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో 24ఐ7 కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్), జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) బృందాలను వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించి అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు. సమాచార వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేసేలా చూడాలని, కూలిపోయే ప్రమాదం ఉన్న పాత భవనాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం కొనసాగిస్తూ జలాశయాలు, చెరువులు, వాగుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అవసరమైతే ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. రహదారులపై రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ర్యాపిడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీసు శాఖతో సమన్వయంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తూ "జీరో క్యాజువాలిటీస్" లక్ష్యంగా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ)ను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 12 ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని,




అవసరమైతే ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను కూడా వెంటనే సహాయక చర్యలకు వినియోగించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు.


ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫిడెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాకు కేటాయించిన ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో సమన్వయం కొనసాగిస్తూ అవసరమైన ప్రాంతాల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

జిల్లాలోని గోదావరి, కిన్నెరసాని, తాలిపేరు, నదుల పరివాహక ప్రాంతాలు, వాగులు, కల్వర్టులు, లోతట్టు ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అగ్నిమాపక శాఖల సిబ్బందిని మోహరించి ప్రజలు నీటి ప్రవాహాల్లోకి వెళ్లకుండా చర్యలు చేపట్టామని చెప్పారు.

శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి అవసరమైతే అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నామని, పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచి తాగునీరు, ఆహారం, విద్యుత్, వైద్య సేవలు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించేలా అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో 24 గంటల కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిఆర్ఓ పద్మావతి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి అనూష, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటలో పట్టుబడిన కానిస్టేబుల్ సస్పెన్షన్




శాఖా నియమావళి ఉల్లంఘనపై పోలీస్ కమిషనర్ చర్య

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ : పేకాట స్థావరంపై పోలీసులు నిర్వహించిన దాడిలో పట్టుబడిన ఏఆర్ కానిస్టేబుల్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ పోలీస్ కమిషనర్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడంతో పాటు పోలీసు శాఖ నియమావళిని ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఈ నెల జూలై 19న ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం అమ్మపాలెం గ్రామ శివారు ప్రాంతంలో కంచర్ల వెంకటేశ్వరరావు అలియాస్ జయం, శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై వేంసూర్ ఎస్సై కవిత నేతృత్వంలోని పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 22 మందిని అదుపులోకి తీసుకుని, వారిపై సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేశారు.

పట్టుబడిన వారిలో సత్తుపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ (డ్రైవర్) మహమ్మద్ ఇమ్రాన్ షరీఫ్ కూడా ఉండటం పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. ఒక పోలీసు సిబ్బంది సభ్యుడే చట్టవిరుద్ధమైన పేకాటలో పాల్గొనడం శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంశంగా అధికారులు పరిగణించారు.

ఈ ఘటనపై సమగ్రంగా పరిశీలించిన అనంతరం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడమే కాకుండా పోలీసు శాఖ క్రమశిక్షణా నియమాలను ఉల్లంఘించినందుకు కానిస్టేబుల్ మహమ్మద్ ఇమ్రాన్ షరీఫ్‌ను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు.

చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసు సిబ్బందే చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, శాఖలో క్రమశిక్షణకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ అంశంపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్


- తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అత్యవసర ఆదేశాలు
- 15 రోజుల్లో చర్యల నివేదిక సమర్పించాలని ఆదేశించిన జాతీయ ఎస్సీ కమిషన్
- రైతుల తరపున ఢిల్లీ వరకు పోరాటం చేసిన షాద్ నగర్ బీజేపీ నేతల చొరవ ఫలితం

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జులై 30:రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత జీహెచ్‌ఎంసీ ఘన వ్యర్థాల నిర్వహణ (ఎూఔవీ) కేంద్రం ఏర్పాటుపై జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (చీజూజ) స్పందించింది. సిద్ధాపూర్ గ్రామానికి చెందిన పట్నం సురేష్ సమర్పించిన ఫిర్యాదును పరిశీలించిన కమిషన్, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూకు అధికారిక లేఖ పంపింది.

ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం, ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వల్ల షెడ్యూల్డ్ కులాల కుటుంబాలు, చిన్న రైతుల భూములు, జీవనోపాధి, ఆరోగ్యం, రాజ్యాంగ హక్కులు దెబ్బతినే అవకాశం ఉందని కమిషన్ పేర్కొంది. ఈ అంశం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్‌చందర్ సంతకంతో జారీ చేసిన లేఖలో, సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విచారణ అనంతరం తీసుకున్న చర్యలు, సంబంధిత ఆధారాలతో కూడిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్)ను 15 రోజుల్లోగా కమిషన్‌కు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు.

**బీజేపీ నేతల చొరవతో ఢిల్లీ వరకు రైతుల పోరాటం**

సిద్ధాపూర్ రైతుల సమస్యను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో బీజేపీ షాద్‌నగర్ సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య కీలక పాత్ర పోషించారు. రైతులకు అండగా


-2-

The representation is enclosed herewith for your kind consideration. You are requested to personally look into the matter, have it examined by the concerned authorities, ensure that all statutory procedures and safeguards are strictly complied with, and take appropriate action in accordance with the extant laws, rules and Government instructions. A comprehensive **Action Taken Report (ATR)**, together with the findings of the competent authority and copies of the relevant records, may kindly be furnished to this Commission within **15 days** for its consideration.

As the matter concerns the welfare and constitutional protection of Scheduled Castes, it may kindly be accorded top priority.

*With regards,*

(VADDEPALLI RAMCHANDER)

To,
Sri Sanjay Jaju, Ias,
Chief Secretary
Govt. of Telangana
4F-39, Dr. B.R. Ambedkar Telangana Secretariat,
Hyderabad, Telangana – 500022

Copy to:
1. Principal Secretary, Municipal Administration & Urban Development Department, Government of Telangana
2. Commissioner, Greater Hyderabad Municipal Corporation (GHMC), Telangana
3. District Collector, Ranga Reddy District, Govt. of Telangana – for necessary action.
4. Member Secretary, Telangana State Pollution Control Board

నిలిచి, వారిని ఢిల్లీకి తీసుకెళ్లి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను కలిసి సమస్యను వివరించేలా సహకరించారు. వారి చొరవ, సమన్వయం ఫలితంగానే కమిషన్ వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ లేఖ ప్రతులను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రధాన కార్యదర్శి, జీహెచ్‌ఎంసీ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శికి కూడా పంపినట్లు లేఖలో పేర్కొన్నారు.

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ అంశం ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చకు రావడంతో, ప్రభుత్వం తీసుకోనున్న తదుపరి చర్యలపై రైతులు, గ్రామస్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు..

## ఏడుబావుల జలపాతం హెచ్చరిక






సికే న్యూస్ గంగారం మండల (పతినిధి :దుర్గం మురళి జులై 30 గంగారం మండలంలోని ఏడు బావులు జలపాతం ఇటీవల కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్నందున, గతంలో జరిగిన ప్రాణ నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని జలపాతం వద్ద ఏర్పాటుచేసిన భద్రత చర్యలను ఈరోజు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు మరియు గూడూరు సీఐ వినయ్ కుమార్

పర్యవేక్షించడం జరిగింది ఈ సందర్భంగా సందర్శకులు ఎవరు కూడా జలపాతం వద్దకు రావద్దని డిఎస్పి తిరుపతి రావు తెలియజేయడం జరిగింది. ఈ మేరకు అటవీశాఖ మరియు పోలీస్ శాఖ సిబ్బంది తో గంగారం ఎస్సై కోటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. జలపాతం సందర్శనకు అనుమతి లేదని, నిబంధనలు అతిక్రమించిన వారికి పై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేయడం జరిగింది.

## బీఆర్ఎస్ నాయకుడు ధనరాజ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడికి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు



సీకే న్యూస్ కొల్చారం నర్సాపూర్:మెదక్ జిల్లాకొల్చారంమండలం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ధనరాజ్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుండే ధనరాజ్ ముదిరాజ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాము.

పదవులు, హోదాలకంటే ప్రజల మన్ననలు గొప్పవని నమ్ముతూ, పేదలు, అవసరంలో ఉన్న వారికి సహాయం చేస్తూ మంచి మనిషిగా గుర్తింపు కోరుకుంటున్నాము.రాబోయే పొందాలని రోజుల్లో మరింత ఉత్సాహంతో ప్రజాసేవ కొనసాగిస్తూ, సమాజ అభివృద్ధికి తన వంతు పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తోంది.జన్మదిన శుభాకాంక్షలతో

# గోదావరి వరదలపై అన్ని శాఖలు పూర్తి అప్రమత్తంగా ఉండాలి.

**మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం నేపథ్యంలో ముందస్తు చర్యలు ముమ్మరం చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్**




**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 30,**ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో, శుక్రవారం ఉదయం నాటికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

గోదావరి వరద పరిస్థితులు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరిలో నీటి ప్రవాహం నిరంతరం పెరుగుతున్నందున పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని, గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, అవసరమైతే మైకుల ద్వారా హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు.

లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను గుర్తించి అవసరమైతే ముందుగానే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, ఆహారం, వైద్య సేవలు, తాత్కాలిక వసతి తదితర అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, దివ్యాంగులకు అవసరమైన ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

మత్స్యశాఖ అధికారులు గజ ఈతగాళ్లు, బోట్లు, లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక శాఖ, పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

గోదావరి స్నాన ఘాట్లు, పర్యాటక ప్రాంతాలు, నది తీర ప్రాంతాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలు నదిలోకి వెళ్లకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, పోలీసు శాఖ నిరంతర బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. గోదావరి ప్రవాహం తగ్గే వరకు నదిలో చేపల వేట, పడవల రాకపోకలు, అనవసరంగా నది వద్దకు వెళ్లడాన్ని నియంత్రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించాలని, వరద పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు జిల్లా నియంత్రణ కేంద్రానికి అందించాలని, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని ముందస్తు చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

సాయంత్రం 6.00 గంటల నాటికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 28.40 అడుగులుగా నమోదైంది. ప్రస్తుతం నీటి ప్రవాహం 3,88,452 క్యూసెక్కులుగా ఉంది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43.00 అడుగులు కాగా, ఆ సమయంలో సుమారు 9,32,288 క్యూసెక్కుల ప్రవాహం నమోదయ్యే అవకాశం ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

## ఉల్లాసంగా జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు......



**సి కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 30,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం,సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఎదురుగా ఉన్న క్రికెట్ మైదానంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలను భద్రాచలం గ్రామ సర్పంచ్ కృష్ణదొర ఒలింపిక్ జెండాను ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది అథ్లెట్లు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇదే ఉత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అత్యధిక పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.

సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాతాజీ మాట్లాడుతూ, ఈ పోటీల్లో అధిక సంఖ్యలో గిరిజన క్రీడాకారులు పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు, భవిష్యత్తులో వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని తెలిపారు.

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహీధర్ మాట్లాడుతూ ఈ జిల్లా స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన 40 మంది అథ్లెట్లను ఎంపిక చేసి, వచ్చే నెల 7వ తేదీన హనుమకొండలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు జిల్లా తరపున పంపనున్నట్లు తెలిపారు.

అనంతరం క్రికెట్ గ్రౌండ్ నిర్వహకులు సిద్ధారెడ్డి విజేతలకు పతకాలు ప్రదానం చేసి అభినందించారు.

అథ్లెటిక్స్ అసోసియేషన్ కన్వీనర్ జి. గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలను జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర పర్యవేక్షించగా, అథ్లెటిక్స్ కోచ్‌లు నాగరాజు, మల్లికార్జున్, శ్వేత, విజయ లక్ష్మి మరియు అసోసియేష కోశాధికారి బి హనుమంతరావు నిర్వహించారు.

# పే స్కేల్ కోసం ఉపాధి హామీ ఉద్యోగుల పోరు



- సమ్మె హెచ్చరికతో నల్ల బ్యాడ్జీల నిరసన
- ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేసిన ఉపాధి హామీ ఉద్యోగులు

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ జూలై 31 2026:** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో పనిచేస్తున్న ఎస్ఆర్‌డీఎస్ (వి.బి.జీ రామ్‌జీ) ఉపాధి హామీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన బాట పట్టారు. ఈ మేరకు బుధవారం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) పల్లి భాగ్యశ్రీకి సమ్మె నోటీసు అందజేశారు. ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, 2024 ఫిబ్రవరి 2న గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రకటించిన పే స్కేల్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

మూడు నెలల బకాయి వేతనాలను ఒకేసారి విడుదల చేయడంతో పాటు ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే గ్రేడ్ పే, పదోన్నతులు, తగిన బడ్జెట్ కేటాయింపులు, ట్రావెల్ అలవెన్స్‌తో పాటు ఇతర ఉద్యోగ సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆగస్టు 15లోగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే, ఆగస్టు 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో సూరయ్య, ఈసీ రాజశేఖర్, సి.ఓ. కృష్ణ, వసంత్, టి.ఎ.ఎన్. నాగేశ్వరరావు, ఎస్. నాగేశ్వరరావు, బి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరుకు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థల స్వాధీనం

### 40 ఏళ్ల నిరీక్షణకు తెర.. నాలుగు గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో ప్రొద్దుటూరు గ్రామానికి నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైంది. సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ప్రొద్దుటూరు--చింతకాని రహదారిపై మెగా పార్క్ సమీపంలో ఉన్న స్థలాన్ని గురువారం విద్యుత్ శాఖ అధికారులకు ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య చేతుల మీదుగా అధికారికంగా అప్పగించారు.

ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే ప్రొద్దుటూరు, రేపల్లెవాడ, నాగిలిగొండ, కోమట్లగూడెం గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. దాదాపు 40 సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న విద్యుత్ సౌకర్యాల సమస్యకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్కకు ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం చిట్టి, మాజీ సర్పంచ్ పెంట్యాల పుల్లయ్య, చింతకాని విద్యుత్ శాఖ ఏఈ శ్రీధర్, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో కిరణ్, వార్డు సభ్యులు తుళ్లూరు అచ్చయ్య, తుడుం రవి, గొర్రెముచ్చు జాను, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పొద్దుటూరు గ్రామంలో అమ్మవారి భక్తబృందం వారు ఆషాడ మాస బోనాలు వేడుక ఘనంగా నిర్వహించారు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామంలోని ఆనంద నిలయంలో కొలువైయున్న శ్రీ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ ఆదిపరాశక్తి అమ్మవారి భక్త బృందం వారు ప్రొద్దుటూరు గ్రామంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఆషాడ మాస బోనాలు వేడుకను ఘనంగా నిర్వహించారు అనంతరం ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి సహస్రనామ పారాయణం పుణ్యావాచనంతో అమ్మవారికి పంచామృతాలతో మహా రుద్రాభిషేకాలు చేసి అమ్మవారిని పూలతో మహా అద్భుతంగా అలంకరణ చేసి అమ్మవారికి పూలు పండ్లు పట్టు వస్త్రాలను చీర సారే కానుకగా సమర్పించి అఖండ హారతితో పూజలు ఘనంగా నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదములను భక్తులకు అందించారు ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

**12 ఏళ్లగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**




**పటాన్చెరు, జులై 30(సీకే న్యూస్):**సమాజ సేవ, సుస్థిర అభివృద్ధి పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్లాస్ మేట్ నోట్ బుక్ లు, క్రేయాన్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్టేషనరీ కిట్లతో పాటు భోజనం ప్లేట్లను పంపిణీ చేసింది.

చుట్టుపక్కల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా అవసరాలకు మద్దతుగా, గత 12 సంవత్సరాలుగా గీతం నిరంతరం నిర్వహిస్తున్న సుదీర్ఘకాల అవుట్-రీచ్ కార్యక్రమంలో ఇది ఒక భాగం.

ఈ పంపిణీ కార్యక్రమం, 'వ్యర్థాల నుంచి సంపద'అనే నినాదంతో గీతం చేపడుతున్న సుస్థిరతా ప్రయత్నం. ఈ కార్యక్రమం ద్వారా, గీతం విద్యార్థులు ఆతిథ్య విభాగం సహకారంతో ప్రాంగణం నుంచి చదివేసిన వార్తాపత్రికలు, పాత రికార్డులు, పుస్తకాలు, ఇతర పునర్వినియోగ కాగితపు సామగ్రిని సేకరిస్తారు. ఈ సామగ్రిని రీసైక్లింగ్ కోసం ఐటీసీ పేపర్ బోర్డ్స్ అండ్ స్పెషాలిటీ పేపర్స్ విభాగానికి అప్పగిస్తారు. ప్రతిఫలంగా, ఐటీసీ క్లాస్ మేట్ విద్యా ఉత్పత్తులను అందిస్తుంది. వీటిని పేద విద్యార్థులకు పంపిణీ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత రెండింటినీ గీతం ప్రోత్సహిస్తోంది.

ఈ విద్యా కిట్లను గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్, గీతం పూర్వ విద్యార్థి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనూజ్ తదితరులు పంపిణీ చేయగా, ఇ-క్లబ్ చైర్మన్ మాధవ్ భాస్కర్, ఇ-క్లబ్ సభ్యులు సహకరించారు.

విద్యార్థులు నోట్ బుక్ లు, స్టేషనరీ కిట్లను ఎంతో ఉత్సాహంగా స్వీకరించి, చిరునవ్వులతో, హృదయపూర్వక కృతజ్ఞతతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు గీతం, ఐటీసీ అందిస్తున్న నిరంతర మద్దతు, సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంపై శాశ్వత సానుకూల ప్రభావాన్ని సృష్టించే కార్యక్రమాల ద్వారా నాణ్యమైన విద్య, పర్యావరణ సుస్థిరత, అర్థవంతమైన సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి గీతం కట్టుబడి ఉందని చెప్పారు.

## ఆపిల్ లోడుతో వెళ్తున్న డీసీఎం బోల్తా.. పండ్ల కోసం ఎగబడ్డ జనం

- క్షణాల్లో ఖాళీ అయిన ఆపిల్ పండ్లు
- ప్రమాదం సహాయం కంటే ఆపిళ్లకే ప్రాధాన్యం



**తొర్రూరు, సి కే న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మాటేడు గ్రామ స్టేజి సమీపంలోని వరంగల్--ఖమ్మం జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఆపిల్ పండ్ల లోడుతో వెళ్తున్న ఓ డీసీఎం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహనం రోడ్డుపై ఒరిగిపోవడంతో అందులోని ఆపిల్ పండ్ల పెట్టెలు రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి.

ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే డ్రైవర్‌కు సహాయం చేయాల్సిన సమయంలో కొందరు రోడ్డుపై పడిన ఆపిల్ పండ్లను తీసుకెళ్లేందుకు పోటీ పడడం గమనార్హం. కొద్దిసేపటికే డీసీఎంలో ఉన్న ఆపిల్ పండ్లలో గణనీయమైన భాగాన్ని ప్రజలు బస్తాలు, సంచులు, ద్విచక్ర వాహనాల్లో తరలించగా, మరికొందరు చేతులతోనే తీసుకెళ్లినట్లు తెలుస్తుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. డ్రైవర్ పరిస్థితి, ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

## గోదావరి వరద ఉధృతి.. అప్రమత్తంగా ఉండాలి.

**లోతట్టు ప్రాంతాల ప్రజలకు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ సూచనలు...**



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 30:** గోదావరి ఎగువ పరివాహక ప్రాంతంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్ సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు పరిస్థితిని నిరంతరం గమనిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కరకట్ట, నిమజ్జన ఘాట్‌తో పాటు ఇతర వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు.

వరద ఉధృతి దృష్ట్యా కరకట్ట, రెడ్డి సత్రం, పాత వంతెన, కొత్త వంతెన, బాతింగ్ ఘాట్, నిమజ్జన ఘాట్, డంపింగ్ యార్డు, కొత్త కరకట్ట తదితర ప్రాంతాల్లో ప్రజలు సంచరించకూడదని, అక్కడ సెల్ఫీలు తీసుకోవడం పూర్తిగా నిషేధించామని డీఎస్పీ స్పష్టం చేశారు.

ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ జారీ చేసిన సూచనలను ప్రతి ఒక్కరూ పాటించి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ భరోసాతో పేదింట వెలుగు

- రెండేళ్లలో సంక్షేమం--అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించిన: ప్రగడ





**అచ్యుతాపురం, సికే న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం పేద, వృద్ధ, దివ్యాంగ, వితంతు కుటుంబాలకు ఆర్థిక అండగా నిలుస్తోందని రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్, యలమంచిలి తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. గురువారం అచ్యుతాపురం మండలం మోసయ్యపేట, గొర్లెధర్మవరం, అచ్యుతాపురం, గ్రామాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రగడ వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తూనే, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ, పుర్రె శ్రీను, చిరంజీవి, సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల టిడిపి అధ్యక్షులు చిన్నా.



**పరవాడ సికే న్యూస్ ప్రతినిధి** మండలం భరణికం గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని వియ్యపు చిన్నా గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని (మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు )ప్రారంభించడం జరిగింది.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని, గత రెండేళ్లలో మా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించాను. అలాగే ప్రజలు చెప్పిన సమస్యలు, సూచనలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తానని హామీ ఇచ్చాను.
ప్రజల విశ్వాసమే నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతి ఇంటికీ చేరవేయడం, ప్రజలతో నిరంతరం మమేకమవడం మనందరి బాధ్యత. పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బూత్ పరిధిలో ప్రతిరోజూ కనీసం 50 కుటుంబాలను సందర్శించి, వారి వివరాలను మై టిడిపి యాప్‌లో నమోదు చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నాను.
ఈ కార్యక్రమంలో క్లస్టర్ 11 ఇంచార్జీ బొండా తాతారావు,మండల మహిళా ఉపాధ్యక్షురాలు దాట్ల బంగారుమణి,జనసేన సీనియర్ నేత పెదిశెట్టి రామరావు,బూత్ ఇంచార్జ్ నేతల సోమేష్, బిజెపి నాయకులు పెదిశెట్టి వెంకట సత్యారావు,మండల బీసీ సెల్ మెంబర్ పిల్లి శివ శేఖర్,పార్టీ కార్యకర్తలు బొండా భీము నాయుడు,రెడ్డి శంకర్రావు, వసనశెట్టి మాణిక్యాలరావు, , మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలందరికీ వియ్యపుచిన్నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు .

## 41స్పౌజ్ పెన్షన్ల పంపిణీ



**కవిటి సికే న్యూస్ ప్రతినిధి** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ అశోక్ బాబు క్యాంప్ కార్యాలయంలో గురువారం 41 మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా స్పౌజ్ పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల యొక్క సంక్షేమం మరియు అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు, అధికారులు,మరియు టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధరలకే ప్రజలకు ఆధార్ సేవలు



- పెద్దేముల్ మండల కేంద్రంలో నూతన శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం
- శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్ బి.వెంకటేష్ ప్రసాద్
- మండల ప్రజలు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి -- తహసీల్దార్

**సికే న్యూస్ ప్రతినిధి పెద్దేముల్, జూలై 30:** ప్రభుత్వ ధరలకే మండల ప్రజలకు మెరుగైన ఆధార్ సేవలను అందించేందుకు పెద్దేముల్ మండల కేంద్రంలో నూతన శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించినట్లు పెద్దేముల్ మండల తహసీల్దార్ బి.వెంకటేష్ ప్రసాద్ తెలిపారు.గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని పాత వ్యవసాయ అధికారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటీ అండ్ సీ సంస్థ సౌజన్యంతో,ఈఎస్డీ మీ–సేవ పరిధిలో, తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని నిర్వాహకులు,స్థానిక అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పెద్దేముల్ మండల తహసీల్దార్ బి.వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ..... మండల ప్రజలు శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ద్వారా అందుబాటులో ఉండే ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం నిర్ణయించిన రుసుములకే ఆధార్ సేవలు అందించాలని నిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఆధార్ నమోదు, వివరాల సవరణ, బయోమెట్రిక్ అప్‌డేట్ వంటి సేవల కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని సూచించారు.
ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు.అలాగే యువత అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఆరోగ్యపరంగా, భద్రతాపరంగా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.పెద్దేముల్ మండలంలో ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై.నర్సింహులు, ఉపసర్పంచ్ డివై.ప్రసాద్,మండల ఎంపీడీఓ తిరుమల స్వామి,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంపీఓ రతన్ సింగ్,మండల పరిషత్ సూపరింటెండెంట్ వెంకట కృష్ణ,ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్, ఆర్ఐ చంద్రశేఖర్,పెద్దేముల్ సొసైటీ మేనేజర్ మురళీ గౌడ్,పెద్దేముల్ క్లస్టర్ ఏఈఓ అపర్ణ, గ్రామస్తులు జితేందర్ రెడ్డి, శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ప్రొప్రైటర్ ఏండీ.గులాం రసూల్ ఖాన్, సీనియర్ ఆపరేటర్ వి.రమేష్, సిబ్బంది గోవర్ధన్, గ్రామస్థులు మినాజ్,గయాజ్,బుద్దారం మోతే అశోక్,పెద్దేముల్ గ్రామ ముస్లిం మత పెద్దలు,మండల మైనారిటీ నాయకులు, పెద్దేముల్ గ్రామస్తులు,ఆయా శాఖల ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర ఏళ్ళు కావస్తున్న శృతి మతం లేని ప్రభుత్వం..?

- " కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు పరాకాష్టకు చేరాయా..?"
- "ఏకపక్ష నిర్ణయాలే ఆలస్యానికి కారణమా..? లేక అధిష్టానం వ్యూహాత్మక మౌనమా..?
- "మూడు రంగుల జెండా... మూడు వర్గాలుగా చీలిన వైనం..?"
- "నియోజకవర్గ పునర్విభజనే ఆలస్యానికి కారణమా..?"
- "ఏళ్ల తరబడి నిర్ణయాలు తీసుకున్న నాయకులకు ఇప్పుడు చెమట దేనికి..?"
- "మాజీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ వెనకున్న ప్రజాబలం.!"
- "కొత్త ముఖమా...? లేక తెరవెనుక పాత వ్యూహమా..?"
- "మహిళా నాయకత్వానికి అవకాశం దక్కుతుందా..?"
- "నాయకుడి నోట, జారిన మాట, పార్టీ పతనానికి కారణం అవుతుందా.?"
- "స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతుందా.?"
- "అధిష్టాన నిర్ణయమే కీలకం.!"



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"** వెంకటాపురం -- వాజేడు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం రోజురోజుకూ రాజకీయంగా ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా మండల అధ్యక్షుల నియామకం ఇంకా పెండింగ్‌లో ఉండటం కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ఒకవైపు అధిష్టానం కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించాలని భావిస్తుండగా, మరోవైపు స్థానిక నాయకుల మధ్య ఆధిపత్య పోరు నిర్ణయాన్ని మరింత జాప్యం చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది...ప్రత్యేక తెలంగాణ సాధించిన తర్వాత పదేళ్లపాటు అధికారంలో కొనసాగిన "కారు" పార్టీని "హస్తం" నిలువరించగలిగింది. అయితే ఇప్పుడు అదే హస్తం తన సొంత పార్టీలో మండల అధ్యక్షుడి నియామకంపై ఏకాభిప్రాయానికి రాలేకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్షాన్ని ఎదుర్కోవడం కంటే సొంత పార్టీలో సమన్వయం సాధించడమే పెద్ద సవాలుగా మారిందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి...మండలంలో పార్టీ మూడు వర్గాలుగా విడిపోయిందనే ప్రచారం బలంగా వినిపిస్తోంది. ఏకపక్ష నిర్ణయాలు, వ్యక్తిగత ఆధిపత్యం, వర్గ రాజకీయాలే ఈ పరిస్థితికి కారణమని కొందరు కార్యకర్తలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం. పార్టీలోని ఈ అంతర్గత విభేదాలే క్షేత్రస్థాయిలో బలహీనతకు దారితీస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు...మరికొన్ని నెలల్లో వెంకటాపురం, వాజేడు మండలాలు ములుగు నియోజకవర్గంలో విలీనం కానున్నాయనే ప్రచారం నేపథ్యంలో, నియోజకవర్గ అగ్రనేతలు అధిష్టానం తుది నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కారణంగానే మండల అధ్యక్షుల నియామకం వాయిదా పడుతోందా? లేక స్థానిక రాజకీయ సమీకరణాలే అసలు అడ్డంకిగా మారాయా? అన్నది ఆసక్తికర చర్చగా మారింది..
ఇన్నేళ్లు స్వతంత్రంగా పార్టీని నడిపించిన నాయకులు, ఇప్పుడు మండల అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఎందుకు సందిగ్ధంలో పడుతున్నారనే ప్రశ్న కార్యకర్తల్లో వినిపిస్తోంది. స్థానిక నాయకులపై వచ్చిన ఫిర్యాదులు అధిష్టానం దృష్టికి చేరడంతో వారి అభిప్రాయాలకు పెద్దగా ప్రాధాన్యం దక్కడం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే దీనిపై అధికార పార్టీ నుంచి ఎలాంటి అధికారిక స్పందన లేదు..
ప్రజా సేవనే జీవిత ధ్యేయంగా తీసుకుని పనిచేసిన మాజీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ పేరు మరోసారి రాజకీయ చర్చల్లో వినిపిస్తోంది. ఆయన ఒక్క పిలుపుతోనే వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు ఒకచోట చేరగలరని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణే ఇప్పటికీ ఆయనను రాజకీయంగా ప్రాసంగికుడిగా నిలబెట్టిందని అభిమానులు పేర్కొంటున్నారు....మరోవైపు, సయ్యద్ హుస్సేన్‌ను రాజకీయంగా పక్కన పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం కూడా వినిపిస్తోంది. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడ్డ నాయకుడికి మరోసారి అవకాశం ఇవ్వాలనే అభిప్రాయం కార్యకర్తల్లో ఉందని కొందరు చెబుతున్నారు. అయితే దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక సంకేతాలు వెలువడలేదు...కొత్తవారికి అవకాశం కల్పించడం పార్టీ భవిష్యత్తుకు మంచిదేనని పలువురు అభిప్రాయపడుతున్నప్పటికీ, తెరపై కనిపించే కొత్త ముఖం వెనుక సీనియర్ నాయకుల వ్యూహమే నడుస్తోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పదవి వద్దని చెప్పిన వారినే బరిలోకి దింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం కూడా రాజకీయంగా చర్చకు దారితీస్తుంది...పార్టీ కోసం నిరంతరం శ్రమించిన మహిళా కార్యకర్తలకు ఈసారి అవకాశం దక్కుతుందా? అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. మహిళా నాయకురాలిని ఎంపిక చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ, ఆ దిశగా స్పష్టమైన సంకేతాలు కనిపించకపోవడం కార్యకర్తలను నిరాశకు గురిచేస్తోందని చెబుతున్నారు...మండల అధ్యక్షుల నియామకాన్ని మరింత ఆలస్యం చేస్తే రానున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వం లేకపోతే కార్యకర్తల ఉత్సాహం తగ్గే ప్రమాదం ఉందని వారు చెబుతున్నారు..
ప్రస్తుతం మండల అధ్యక్షుల నియామకంపై అన్ని వర్గాల చూపు పార్టీ అధిష్టానంపైనే ఉంది. స్థానిక నాయకుల ఒత్తిళ్లు, కార్యకర్తల అభిప్రాయాలు, సామాజిక సమీకరణాలు, భవిష్యత్ ఎన్నికల వ్యూహం---ఈ నాలుగు అంశాలను సమతుల్యం చేస్తూ అధిష్టానం తీసుకునే నిర్ణయమే మండల రాజకీయాల దిశను నిర్ణయించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి...మండల అధ్యక్షుడి పదవి ఒక వ్యక్తి నియామకంతో ముగిసే అంశం కాదు. అది పార్టీ భవిష్యత్ బలోపేతానికి, కార్యకర్తల ఆత్మవిశ్వాసానికి, రానున్న ఎన్నికల విజయావకాశాలకు పునాది వేయగల రాజకీయ నిర్ణయంగా మారింది. అందుకే వెంకటాపురం--వాజేడు మండలాల్లో కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్న ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతోంది..